క్లుప్తంగా

శివ ముక్కోటి ఏకాదశి వేడుకలు



మాచర్ల : పాత మాచర్లలో వేంచేసియున్న శ్రీ గంగా పార్వతి సమేత నగరేశ్వర స్వామి దేవాలయంలో శివ ముక్కోటి వేడుకలను పురస్కరించుకుని దేవాలయ ప్రధాన అర్చకులు వేంపాటి రాధాకృష్ణమూర్తి, వంశీకృష్ణల ఆధ్వర్యంలో శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 18 రకాల అభిషేకాలు జరిపి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు శివ ముక్కోటిని పురస్కరించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

నేడు ఆత్మీయ సమావేశం

గురజాల : స్థానిక చల్లగుండ్ల గార్డెన్స్‌లో శనివారం మధ్యాహ్నం ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరుగుతుందని నగర పంచాయతీ చైర్ పర్సన్ పోలు పవన్మయివీరారెడ్డి, మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కె అన్నారావులు సూచించారు. సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు గొట్టిపాటి భరత్‌లు పాల్గొంటారన్నారు. ఈ సమావేశానికి వలంటీర్లు, కన్వీనర్లు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

సంక్రాంతికి ప్రత్యేక సర్వీసులు



ఆర్టీసి డీఎం పిచ్చయ్య

మాచర్ల : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మాచర్ల డిపో నుంచి హైదరాబాద్, తిరుపతి, కర్నూలు మార్గాల్లో మామూలు బస్ చార్జీలతోనే ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఆర్.పిచ్చయ్య తెలిపారు. శుక్రవారం ఆయన బస్టాండ్‌లో విలేకర్లతో మాట్లాడారు. ప్రత్యేక బస్సులకు సంబంధించి ఆయా రూట్లలో పేర్కొన్న సర్వీసులకు రానుపోను ప్రయాణానికి ఒకేసారి టికెట్లు బుక్ చేసుకుంటే 10 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీఎస్‌ఆర్టీసి బస్సుల్లో ప్రయాణిస్తే సురక్షితంగా గమ్యం చేరవచ్చన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక బస్టాండ్‌లోని కంట్రోల్ రూమ్‌లో సంప్రదించాలని డీఎం పిచ్చయ్య కోరారు.

నూతన పింఛన్లు పంపిణీ




పిడుగురాళ్ళ: పేదల అభివృద్ధికి వైఎస్సార్ సీపీ అహర్నిశలు కృషి చేస్తోందని 10వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ షేక్ అబ్దుల్లా, వైఎస్సార్ సీపీ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బచ్చే మేస్త్రీలు అన్నారు. పట్టణంలోని 10వ వార్డులో నూతనంగా మంజూరైన పింఛన్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రాధాన్యతంగా, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు సర్వే నిర్వహించి అర్హులకు సంక్షేమ పథకాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. పేదల పక్షపాతి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాత్రమేనన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

రెంటచింతల: విద్యాభివృద్ధితోనే సమాజాభివృద్ధి సాధ్యపడుతుందని ప్రతి విద్యార్థి గుర్తించి క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని రెంటచింతల సర్పంచ్ పూజల పుష్పావతి రామయ్య అన్నారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం చేయడానికి ఆమె ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జి.అనంత కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌కు గురై మహిళ మృతి



గురజాల : విద్యుత్ షాక్‌కు గురై మహిళ మృతిచెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల ప్రకారం దాచేపల్లి నగర పంచాయతి ఏరియాలో చేరిన నారాయణపురంకు చెందిన తమ్మిశెట్టి రమణ (46) ఇంటిలో గల బాత్‌రూమ్ నందు స్నానం చేయుటకు వెళ్లి బట్టలు బాత్‌రూములో వున్న తీగపై వేసింది. ఆ తీగ కరెంటు తీగకు తగిలివుండటంతో విద్యుత్ సప్లై అయి షాక్‌కు గురైంది. బాత్‌రూమ్‌లోనే కింద పడిపోయి అక్కడికక్కడే మృతి చెందింది.

పేద వర్గాల పెన్నిధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



గడప గడపకు మన ప్రభుత్వంలో 100వ రోజు 8వ వార్డులో లబ్ధిదారులకు పథకాల కరత్రాన్ని అందజేస్తునన ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల: రాష్ట్రంలో పేద వర్గావారిని అన్నీ రకాలుగా అభివృద్ధి చేయడంతో పాటు వారి కుటుంబాల్లో వెలుగు నింపేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి ప్రతి కుటుంబానికి మూడున్నర సంవత్సరాలుగా భారీ స్థాయిలో నేరుగా మేలు జరుగుతుందని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం 100వ రోజు 8వ వార్డులోని కౌన్సిలర్ మందా సంతోష్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి మేలు జరగాలనే లక్ష్యంతోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగా మాచర్ల నియోజక వర్గంలో ఇప్పటికే రూ. 1100 కోట్ల ప్రయోజనం ఒక లక్ష 5వేల కుటుంబాలకు మేలు జరిగిందన్నారు. 100 రోజులు పురస్కరించుకుని 35వేల గడపలను తిరిగి వారికి జరిగిన మేలు గురించి వివరించడంతో ప్రతి కుటుంబంలో సంతోషం వ్యక్తమౌతుందన్నారు. వార్డులో నరిశెట్టి కల్యాణ మండపం నుంచి రోప్‌వే కాలనీలో ప్రతి ఇంటికి తిరుగుతూ 8వ వార్డు కౌన్సిలర్ మందా సంతోష్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి చేకూరిన పథకాలను వివరించారు. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి అండగా నిలబడి మరోసారి సీఎం జగన్‌కు జేజేలు పలకాలని కోరారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు తురక కిషోర్, బత్తుల ఏడుకొండలు, అబ్దుల్ జలీల్, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, గ్రీనరీ అండ్ బ్యూటీషియన్ రాష్ట్ర డైరెక్టర్ ఉప్పలపాటి జాని, లెదర్ కార్పొరేషన్ డైరెక్టర్ బూదాల మరియమ్మ, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావుతో పాటు, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కౌన్సిలర్లు పోలా శ్రీను, చంద్ర కుమార్, తేరాల సిద్దయ్య, మాచర్ల సుందర రావు, మాచర్ల చిన ఏసోబు, బి నరసింహారావు, షేక్ సుభాని, కరిముల్లా, మస్తాన్, కో ఆప్షన్ మెంబర్‌లు అల్లి జీవన్, అనంతరావమ్మ, షేక్ యాసిన్, పార్టీ నాయకులు, బొంగురు, రాజుతో పాటు శ్రీలక్ష్మీచెన్నకేశవ ట్రస్టు బోర్డు చైర్మన్ గోపవరపు నాగేశ్వరరావు, కంభంపాటి అనిల్ కుమార్, మారం ప్రసాద్, రంగా చెన్నయ్య, భారీ స్థాయిలో మహిళలు పాల్గొన్నారు.

100 రోజుల గడప గడపకు సంబరాలు

మాచర్ల: నియోజక వర్గంలో 100 రోజుల పాటు వివిధ సచివాలయాల పరిధిలో 35వేల గృహాలను గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సందర్శించారు. పట్టణం, ఐదు మండలాలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ నేపథ్యంలో 100వ రోజు పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని 8వ వార్డు కౌన్సిలర్ మందా సంతోష్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిపారు. అదే విధంగా నరిశెట్టి కల్యాణ మండపంలో మందా సంతోష్, వైఎస్సార్ సీపీ నాయకులు కంభంపాటి అనిల్‌కుమార్, మారం ప్రసాద్, గోపవరపు నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో 100 కేజీల కేక్‌ను ఏర్పాటు చేయగా ప్రభుత్వ విప్ పీఆర్కే, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ చైర్మన్‌లు తురక కిషోర్, జలీల్, షేక్ కరిముల్లా, వైఎస్సార్ సీపీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలి

జిల్లా క్రికెట్ సెలెక్షన్ కమిటీ మెంబర్ సీహెచ్ నాగరాజు



మాట్లాడుతున్న జిల్లా క్రికెట్ సెలెక్షన్ కమిటీ మెంబర్ సీహెచ్ నాగరాజు

పిడుగురాళ్ల: గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలని జిల్లా క్రికెట్ సెలెక్షన్ కమిటీ మెంబర్ సీహెచ్ నాగరాజు అన్నారు. పట్టణంలోని స్కాలర్స్ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలోని క్రీడా కారులను కూడా మరింతగా రాణిస్తే ఉన్నత స్థానాలను ఎదగ గలుగుతారని ఆయన తెలియజేశారు. పెదకూరపాడుకు చెందిన రషీద్ మంచిగా రాణించటం వలన ఐపీఎల్‌లో సీఎస్‌కే తరుపున స్థానం సంపాదించాడని, ప్రతిభను ఎవరు ఆపలేరని, మారుమూల గ్రామాల్లో సైతం రాణించే క్రీడాకారులు ముందుకు వచ్చి ఆటను ప్రదర్శించాలన్నారు. ఇలాంటి టోర్నమెంట్‌లో ఆడినా వారి ప్రతిభ నలుగురికి తెలుస్తోందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ,చైర్మన్ షేక్ జైలాబ్దీన్, పల్నాడు హాస్పటల్ డాక్టర్‌చింతలపూడి అశోక్‌కుమార్, కౌన్సిలర్లు కొక్కెర శ్రీనివాసరావు, బాలస్వామి, స్కాలర్స్ విద్యా సంస్థల డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆవుల జనార్దన్, జొన్నల గడ్డ రమేష్, పుల్లారావు, టోర్నమెంట్ ఆర్గనైజర్లు రఫీ తదితరులు ఉన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి తిరునాళ్ల పోస్టర్లు ఆవిష్కరణ



దుర్గి: దుర్గిలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి తిరుణాల సందర్భంగా సంబంధిత పోస్టర్లను ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీద ఆవిష్కరించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ నెల 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్న వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 69 వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాలకు సంబంధించిన పోస్టర్లు ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండల చైర్మన్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించి, ఆలయ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ చైర్మన్ తురక కిషోర్, వైఎస్సార్‌సీపీ నాయకులు కటకం చిన వెంకటయ్య, కటకం రామారావు, కటకం గోపాల్, కటకం సత్యం, కటకం గిరి పాల్గొన్నారు.

ముగ్గురు టీడీపీ నేతల అరెస్టు

మాచర్ల: పట్టణంలో గత నెల 16వ తేదీన అల్లర్లకు కారణమైన జవిశెట్టి సైదయ్య, జవిశెట్టి కొండలు, కోంద్రు మధులను పట్టణ శివారులోని ఆంజనేయ స్వామి గుడి వద్ద అర్బన్ సీఐ టి బాలకృష్ణ తెలిపారు. శుక్రవారం రాత్రి ఆయన పోలీసు స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ గత నెల 16న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పై దాడి చేసిన వెల్దుర్తి మండల గుండ్లపాడుకు చెందిన ముగ్గురిని అరెస్టు చేసి మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు పర్చినట్లు ఆయన తెలిపారు.

పలువురు టీడీపీ నేతలు వైఎస్సార్ సీపీలో చేరిక



టీడీపీ నాయకులను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

దుర్గి: మండల పరిధిలోని పోలేపల్లి గ్రామానికి చెందిన గౌడ సామాజిక వర్గానికి చెందిన టీడీపీ నాయకులు పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి వారిని సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీకి చెందిన గౌడ సామాజిక వర్గానికి చెందిన 10 కుటుంబాల వారు వైఎస్సార్ సీపీ లోకి చేరడంతో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు మద్దతుగా నిలబడటమే ఈ చేరికలుకు నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీలోకి వచ్చిన ప్రతి నేతకు తగిన గుర్తింపును గౌరవాన్ని కల్పిస్తామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. పార్టీలోకి చేరిన వారిలో జల్లెడ కొండలు, గాలి మల్లయ్య, మట్ట గోవిందయ్య, జల్లెడ శివయ్య, ఎరగాని నారాయణ, బడుగుల కోటేశ్వర రావు, తదితర కుటుంబాలకు చెందిన వారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ చైర్మన్ తురక కిషోర్, ఎంపీపీ యేచూరి శంకర్, పోలేపల్లి సర్పంచి పాల్వాయి అంజిరెడ్డి, దేశం శ్రీనివాసరెడ్డి, గౌరీ వెంకటరెడ్డి, మారాతుల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లబ్ధిని వివరిస్తే విజయం మనదే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

మాచవరం: అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతి గడపకూ చేసిన మంచి పనులను సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు వివరిస్తే రానున్న ఎన్నికల్లో విజయం మనదేనని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మాచవరం జెడ్పీ హైస్కూల్‌లో సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్ల ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలనా వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తెచ్చి సేవలు అందించాలన్న సంకల్పంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి అమలు చేయడం జరిగిందన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు సచివాలయాలకు అనుసంధానం చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. పార్టీలకు అతీతంగా, అవినీతి రహితంగా నేడు వలంటీర్లు గ్రామాల్లో అందిస్తున్న సేవలు దేశ వ్యాప్తంగా ప్రశంసిస్తున్నట్లు తెలిపారు. గత పాలనలో మండల కేంద్రాలకు పరిమితమైన పాలన , నేడు మారుమూల గ్రామాల్లో ప్రతి పేద వాడి ఇంటికి చేరుతుందన్నారు. టీడీపీ పాలనలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ప్రజల్ని ఎంతో మోసం చేసిందని, జన్మభూమి కమిటీల పేరుతో సొంత పార్టీల వారికి పథకాలు, అవినీతి సిఫార్సులు, అర్హులైన వారిని విస్మరించదని విమర్శించారు. స్వల్ప కాలంలోనే ఎన్నికలు రానున్నాయని, ఎన్నికలు ఎప్పుడు ఇచ్చినా వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులు పార్టీని విజయ పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఏపీలో మొట్ట మొదటిగా గురజాల నియోజకవర్గం నుంచే సచివాలయ వ్యవస్థను అమలు చేసామన్నారు. వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి 25 వేల ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. ఇచ్చిన హామీలు ఇప్పటికే 95 శాతం నెరవేర్చామన్నారు. ఈ విషయం ప్రతి ఇంటికీ తెలియజేస్తే వచ్చే 2024 ఎన్నికల్లో మునుపటి కన్నా అధిక మెజార్టీ సాధించడం ఖాయమన్నారు. త్వరలోనే గురజాల నియోజకవర్గంలో ఇంటింటికీ వైఎస్సార్ కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. అనంతరం డీఆర్‌డీఏ పీడీ బాలు నాయక్ ఆధ్వర్యంలో వైఎస్సార్ క్రాంతి పథం ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లచ్చిరెడ్డి, జెడ్పీటీసీ శివాయాదవ్, వైఎస్ ఎంపీపీలు చింతపల్లి నన్నే, చల్లగుండ్ల లక్ష్మయ్య, మండల యూత్ కన్వీనర్ ప్రసాద్, మండల నాయకులు చింతపల్లి షైదా, జిలుగు వెంకట నరసింహారెడ్డి, ఆవుల నరసింహారెడ్డి, ఎంపీటీసీ గురవయ్య, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ ఇన్‌చార్జిలు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కాసుమహేష్‌రెడ్డి



ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి కంబలి, గొర్రె పిల్లలను బహూకరిస్తున్న స్థానికులు

పిడుగురాళ్లరూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతుందని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాతగణేశునిపాడులో గడప గడపకు రెండవ రోజు కార్యక్రమానికి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకి మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ముందుగా దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి కంబలి, గొర్రె పిల్లలను ఎమ్మెల్యేకు స్థానికులు బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందించి ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందా లేదా అని అడిగి తెలుసుకుంటున్న ప్రభుత్వం దేశంలో ఎదైనా ఉంది అంటే అది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తపిస్తున్నారని, దానికి అనుగుణంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. అదేవిధంగా స్థానిక సమస్యలను సైతం ప్రజలను అడిగి తెలుసుకుని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. అధికారులు కూడా స్థానిక సమస్యలపై దృష్టిసారించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారం చేపట్టాక పూర్తిస్థాయిలో అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు. నాడు-నేడుతో మెరుగైన విద్యా, ఆర్‌బీకేంద్రాల ద్వారా రైతులకు అన్ని రకాల సేవలు అందిస్తున్నారన్నారు. వైఎస్సార్ క్లీనిక్ ద్వారా ప్రతి పేదవాడికి గ్రామంలోనే మెరుగైన సేవలు అందుతున్నాయని ఆయన అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారంగా గడప గడపకు మన ప్రభుత్వమే ఒక వేదికగా మారిందన్నారు. ఎంపీడీఓ కాశయ్య, సర్పంచ్ వేకల వెంకాయమ్మ, ఉప సర్పంచ్ శివ, గురజాల నియోజకవర్గ యూత్ లీడర్ గొట్టిముక్కల పవన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందు, మాజీ డైరెక్టర్ ముద్దా సుధాకర్, ముద్దా మరియదాసు, మేకల సైదయ్య, మేకల శ్రీనివాసరావు, ప్రేమ్‌కుమార్, బాషా, గోపి, సురేష్ యాదవ్, రామకోటి పాల్గొన్నారు.

మెరుగైన వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

ఎంఈఓ వెంకటేశ్వర్లు



విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, ఎంఈఓ వెంకటేశ

జెట్టిపాలెం(రెంటచింతల): ఏపి మోడల్ స్కూల్, కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, ఎంఈఓ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని జెట్టిపాలెం శివార్లోని ఏపి మోడల్ స్కూల్, కళాశాలను ఆమె, ఎంఈఓ ఐ వెంకటేశ్వర్లుతో కలిసి సందర్శించి స్కూల్‌లో కల్పించిన వసతులను వారు పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. గత ఏడాది రెంటచింతల నుంచి స్కూల్ రెండు బస్సులు వచ్చేవి ప్రస్తుతం ఒక బస్సును మాత్రమే నడుపుతున్నారని దీంతో ప్రతి రోజు స్కూల్‌కు రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎంపీపీ దృష్టికి విద్యార్థులు తీసుకువచ్చారు. ఈ విషయం ఇప్పటికే మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్‌తో మాట్లాడమని త్వరలోనే ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి మరో బస్సు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. పాఠశాల మైదానం అంతా రాళ్ళు ఉండడంతో క్రీడామైదానం అభివృద్ధి చేయాలని ఆటలు ఆడుకోవడానికి అవకాశం లేకుండాపోయిందని విద్యార్థులు తెలిపారు. ఆటస్థలం అభివృద్ధికి చర్యలు తీసుకుంటానన్నారు. క్లాసులు సక్రమంగా జరుగుతున్నాయా.. మెను ప్రకారం మధ్యాహ్నం భోజనం పెడుతున్నారా..మీ పట్ల ఉపాధ్యాయులు ఎలా ఉంటున్నారు అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మెరుగైన ఫలితాలు సాధించి మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దావులూరి ఉదయ కుమారి రమేష్, స్కూల్ ప్రిన్సిపల్ పాపారావు, ఎంపీటీసీ ఆర్.సీతమ్మ, తదితరులున్నారు.

హెచ్‌ఐవీపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ జోనల్ సూపర్‌వైజర్ విశ్వేశ్వరరావు

పిడుగురాళ్లరూరల్: హెచ్‌ఐవీ అంటువ్యాధి కాదని, వారు అంటరాని వారు కాదని ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ జోనల్ సూపర్‌వైజర్ విశ్వేశ్వరరావు అన్నారు. కరాలపాడు గ్రామంలోని సచివాలయంలో ఏపీఎస్ఏసీఎస్(ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ) వారి ఆధ్వర్యంలో ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో హెచ్‌ఐవీ వారిని గుర్తిస్తున్నామని, వారికి ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. హెచ్‌ఐవీ ఎలా రాదు, ఎలా వస్తోంది అనే అంశాల గురించి, టీబీ, సుఖ వ్యాధుల గురించి ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. జిల్లాల్లో 103 గ్రామాల్లో లింక్ వర్కర్ స్కీమ్ ద్వారా హెచ్‌ఐవీ పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎయిడ్స్ వ్యాధిని అరికట్టేందుకు ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. హైరిస్క్ వర్గాల వారికి ప్రీ ఎక్స్‌పోజర్ ప్రొఫైలాక్సిస్ అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చల్లా శివారెడ్డి, పంచాయితీ సెక్రటరీ తోటా శ్రీనివాసరావు, ఏఎన్ఎం రాణి, లింక్ వర్కర్ రాజేశ్వరి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, డ్వాక్రా యానిమేటర్లు తదితరులు ఉన్నారు.

కుష్టు రోగులకు దుస్తులు పంపిణీ



అనాథలకు దుస్తులు పంపిణీ చేస్తున్న వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్ నిర్వాహకులు



కుష్టు రోగులకు నూతన దుస్తులు అందజేస్తున్న నిర్వాహకులు

మాచర్ల : ప్రతి పేదవారిని ఆదుకునేందుకు గ్రేస్ సరీ్వస్ సొసైటీ కృషి చేస్తోందని ఆ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి సైదులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కుష్టు రోగుల కాలనీలో స్థానిక 11వ వార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ బుట్టు శ్యామలాజ్యోతి, నాయకులు చంద్రకుమార్, రాష్ట్ర కృష్ణ బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లా అంజిబాబు ఆధ్వర్యంలో సైదులు 30 మంది కుష్టు రోగులకు వేలాది రూపాయల విలువ చేసే నూతన దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ఆయా ప్రాంతాల్లో తెలంగాణలోని ఖమ్మం జిల్లాకు చెందిన గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే కుష్టు రోగులకు నూతన దుస్తులు, పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు దేవరపల్లి హనుమంతరావు, మేళ్ల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు దుస్తులు పంపిణీ

మాచర్ల : ప్రతి అనాథకు సేవ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, వారికి చేయూతనిచ్చి వారి అభివృద్ధికి కృషి చేయాలని వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ సాంబేలు శాంతిబాయి అన్నారు. శుక్రవారం ప్రపంచ అనాథల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని నెహ్రూనగర్ ప్రాంతంలోని జయంతి నగర్ సమీపంలో అనాథలకు నూతన దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాథలను ఆదరించాలని కోరారు. అనంతరం 50 మంది అనాథలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి వారందరికీ దుస్తులతోపాటు పండ్లు పంపిణీ చేశారు.

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

సూపర్‌వైజర్ రత్నకుమారి



గురజాల : విధి నిర్వహణలో ఎవరై అలసత్వం వహించవద్దని సూపర్‌వైజర్ వై రత్నకుమారి సూచించారు. స్థానిక నగర పంచాయతీ పరిధిలోని 10వ సెంటర్‌లో గురజాల సెక్టార్ పరిధిలోని 29 అంగన్‌వాడీ కార్యకర్తలతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారం బాలింతలకు, గర్భిణులకు, చిన్నారులకు అందించాలన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రంలో భోజనం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదే విదంగా అంగన్‌వాడీ కార్యకర్తలు రికార్డులు సక్రమంగా రాయలన్నారు. రికార్డుల్లో ఒకలా...స్టాక్ ఒకలా ఉంటే ఇబ్బందులు పడాల్సివస్తుందన్నారు.